క్లుప్తంగా

యాదాద్రిలో ప్రముఖుల పూజలు


ప్రముఖులకు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని కర్ణాటక రాష్ట్రం బెలగం నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ మండపంలో ఏకాదశి సందర్భంగా నిర్వహించిన లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. శ్రీస్వామిని దర్శించుకున్న వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేసి, లడ్డూ ప్రసాదం అందజేశారు.

పూర్ణగిరిలో అన్నదానం

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో స్వయంభూ శ్రీపూర్ణగిరి సుదర్శన లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం గౌస్‌నగర్ గ్రామానికి చెందిన నల్లమాస కుమార్‌గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీనర్సింహస్వామి ఉపాసకులు బత్తిని రాములుగౌడ్ హాజరై అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి పవన్‌కుమార్‌శర్మ, మాద నరేష్‌గౌడ్, చీర్కా సుదర్శన్‌రెడ్డి, నల్లమాసు దానయ్యగౌడ్, బెల్లంకొండ ఉపేందర్, నరసింహ యాదవ్, పోసిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, బత్తిని వెంకటేశ్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలలో ఆరోగ్య మేళా


మాట్లాడుతున్న సీహెచ్‌ఓ కరుణాకర్

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పల్లెపహాడ్, సింగారం, కూరెల్ల, కొరటికల్, కప్రాయపల్లి సబ్‌సెంటర్లలో ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మేళాలో సీహెచ్‌ఓ కరుణాకర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యంగా జాతీయ ఆరోగ్య మిషన్ పనిచేస్తుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోస ప్రతి నెలా 14న పీహెచ్‌సీ సబ్‌సెంటర్లలో హెల్త్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కరుణాకర్, సిబ్బంది స్వాతి, అలివేలు, అశోక్, దివ్యరేఖ, వాణి ఉన్నారు.

21లోపు అభ్యంతరాల స్వీకరణ

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలలో ప్రదర్శించిన వార్డుల వారీ ముసాయిదా ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే ఈనెల 21లోపు ఎంపీడీఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈనెల 19న ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు మండల స్థాయిలో అఖిలపక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం 28న తుది ఓటరు జాబితాను ప్రచురితం చేస్తామన్నారు.

హిందీ భాష దినోత్సవం

భువనగిరి : పట్టణంలోని టైమ్స్ జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా జాతీయ హిందీ భాష దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల హిందీ భాష అధ్యాపకుడు ఎండీ రఫీని శాలువాతో సన్మానించారు. అనంతరం హిందీ భాష ప్రాముఖ్యత గురించి పలువురు వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అవినాష్ కుమార్‌రాయ్, ప్రిన్సిపల్ వెంకన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రామన్నపేట : హిందీ దివస్ సందర్భంగా వలిగొండలో నిర్వహించిన పలు పోటీల్లో రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం గవ్వా జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్‌లో జోయ జేబన్, ఉపన్యాస పోటీల్లో వర్ష ప్రథమ బహుమతులు, డ్రాయింగ్‌లో జె.వర్ష, ఉపన్యాస పోటీల్లో నిఖిల, వ్యాసరచన పోటీల్లో సాత్విక ద్వితీయ బహుమతులు, ఉపన్యాయ పోటీల్లో సాత్విక తృతీయ బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మోత్కూరు : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ముశిపట్ల గ్రామ శాఖ మహాసభ నెర్లకంటి సత్తయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పైళ్ల రాంరెడ్డి, పాటి శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య, యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల భవనాలు పూర్తయ్యేనా!

- నిధులు మంజూరై ఏడాది దాటినా మొదలుకాని పనులు
- బిల్లుల ఆలస్యంతో ముందుకురాని కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు
- పలు గ్రామాలలో శిలాఫలకాలకే పరిమితం

రామన్నపేట : గ్రామపంచాయతీలకు సొంత భవనాలు లేక గ్రామ పాలనకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలను అద్దె భవనంలో, అదే విధంగా శిథిల భవనాలలో నిర్వహిస్తూ పాలన సాగిస్తున్నారు. మండలంలోని కొత్తగూడెం, సూరారం, ఉత్తటూరు గ్రామాలలో నిర్మించతలపెట్టిన గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు ముందుకు రాకపోవడంతో నిధులు మంజూరై ఏడాది దాటినా పనులు మొదలుకాలేదు. మండలంలో 24గ్రామపంచాయతీలు ఉన్నాయి. కొమ్మాయిగూడెం, కొత్తగూడెం, బాచుప్పల, బి.తుర్కపల్లి గ్రామపంచాయతీలు 2018లో కొత్తగా ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటైన కొమ్మాయిగూడెం, కొత్తగూడెం, బి.తుర్కపల్లి గ్రామాలతో పాటు పలు పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరాయి. నీర్నెముల, సూరారం, ఉత్తటూరు గ్రామాల్లో నూతన భవనాల నిర్మాణం కోసం 2023–24 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉపాధిహామీ నిధుల నుంచి ఒక్కో పంచాయతీకి రూ.20లక్షల చొప్పున మంజూరు అయ్యాయి. గత ఏడాది జూన్ మాసంలో వాటి నిర్మాణం కోసం అప్పటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. కొమ్మాయిగూడెం, నీర్నెములలో సర్పంచ్‌ల చొరవతో 5నెలల్లోనే పనులు పూర్తయ్యాయి.


తుర్కపల్లి(బి)లో స్లాబ్‌వేసి వదిలేసిన పంచాయతీ భవనం


కొత్తగూడెంలో పంచాయతీ భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం

మొదలుకాని నిర్మాణ పనులు..

కొత్తగూడెం, సూరారం, ఉత్తటూరు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు మొదలు కాలేదు. సర్పంచ్‌ల పదవీకాలం దగ్గర పడడం, అప్పటికే వైకుంఠధామాలు, పల్లెప్రకృతివనాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో సర్పంచ్‌లు జీపీ భవనాల నిర్మాణ పనులు చేయడానికి ఆసక్తి చూపలేదు. దీంతో మూడు గ్రామాల్లో పనుల ప్రారంభానికి అడుగులు పడలేదు. బి.తుర్కపల్లిలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ స్లాబ్‌వరకు నిర్మాణం చేశాడు. చేసిన పనికి బిల్లు రాకపోవడంతో పనులు స్లాబ్ వరకే చేసి వదిలేశాడు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సకాలంలో బిల్లులు చెల్లించి భవన నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బిల్లులు రావాల్సి ఉంది



ఐదునెలల్లోనే గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తి చేశాం. కేవలం ఆరు లక్షల బిల్లు మాత్రమే వచ్చింది. 14లక్షల వరకు రావాల్సిఉంది. శ్మశానవాటికకు సంబంధించి రూ.4.30లక్షలు, మోటార్ మరమ్మతులు, వీదిదీపాలు ఇతర ఖర్చులకు సంబంధించిన బిల్లులు మరో నాలుగు లక్షల వరకు రావాల్సి ఉంది. పనులు చేయించి ఇబ్బంది పడాల్సివస్తుంది. ప్రభుత్వం చొరవ తీసుకొని సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి.

– జెల్లెల లక్ష్మమ్మ, సర్పంచ్ కొమ్మాయిగూడెం

అన్నా మెమోరియల్ స్కూల్ ఎదుట ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు

చౌటుప్పల్ : పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో గల అన్నా మెమోరియల్ స్కూల్ ఎదుట బీజేవైఎం నాయకులు శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, మండల అధ్యక్షుడు పబ్బు వంశీ మాట్లాడారు. పాఠశాలలోని విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటుపడ్డారని, వారిపై చర్యలు తీసుకోకపోవడంతో మరింత మంది బానిసలవుతున్నారని అన్నారు. ఈ మత్తు పదార్థాలకు బానిసలైన విషయాన్ని పాఠశాలలోని ఓ విద్యార్థిని తన తల్లికి చెప్పడంతో వెలుగులోకి వచ్చిందన్నారు. విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారడానికి పాఠశాల యాజమాన్యమే కారణమని వారు ధ్వజమెత్తారు. తక్షణమే పాఠశాలను సీజ్ చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మునగాల రాజశేఖర్ రెడ్డి, బాతరాజు వెంకటేష్, వినయ్‌రెడ్డి, నరేష్, పందుల శరత్, వినయ్, శివ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ఇదే విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నిలదీసేందుకు పాఠశాలకు వెళ్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎస్‌ఐ వివరణ..

అన్నా మెమోరియల్ పాఠశాలకు సంబంధించి తమకు ఫిర్యాదులు అందాయని, పాఠశాలలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి విచారణ చేయనున్నట్లు ఎస్‌ఐ యాదగిరి తెలిపారు.

జిట్టా బాలకృష్ణన్న యాదిలో సీడీ ఆవిష్కరణ


సీడీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డికి సంబంధించిన జిట్టా బాలకృష్ణయాదిలో అనే సీడీని శనివారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కన్వీనర్ కొల్పుల అమరేందర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, నాయకులు రమేష్, అజీమోద్దీన్, బబ్లూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి అధిక సంఖ్యలో తరలిరావాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నేడు (ఆదివారం) జరిగే టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రమాణ స్వీకారానికి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్‌లో మధ్యాహ్నం 2గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. మండల శాఖ, గ్రామ శాఖ కార్యాకర్తలతో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలను తీసుకోని గాంధీభవన్‌కు రావాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, అవైస్‌చిస్తీ తదితరులు ఉన్నారు.

వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి ‘ఏచూరి’



భువనగిరిటౌన్ : ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి టౌన్ : సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి యావత్ భారత రాజకీయాలకు తీరనిలోటని, వామపక్ష ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటి గొప్ప నాయకుడిని కోల్పోయామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్దన్ అన్నారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవనంలో ఏచూరి సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. భారతదేశ రాజకీయాలను గాడిలో పెట్టడంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశానిర్దేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర గొప్పదన్నారు. అనేకమంది మహా నాయకులు ఏచూరి నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు నడిపారని, నేటితరం నాయకులకు ఏచూరి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలని, ప్రపంచం గర్వించే గొప్ప నాయకుడు ఏచూరి అని కొనియాడారు. సంతాప సభలో బీఎస్పీ రాష్ట్ర నాయకుడు బట్టు రామచంద్రయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు, మాటూరు బాలరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నరసింహాచారి, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు చీరిక సంజీవరెడ్డి, రాగిరు కృష్ణయ్య, తడక మోహన్, బోయ యాదయ్య, నందీశ్వర్, మధుకృష పాల్గొన్నారు.

రామన్నపేట : సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల శనివారం మండలంలోని సిరిపురంలో ఆపార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, బల్గూరి అంజయ్య, బడుగు రమేష్, అంబటి మల్లారెడ్డి, ఏళ్ల సంతోష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, భాస్కర్, ప్రభాకర్, సైదులు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలకృష్ణారెడ్డి జిల్లాగా నామకరణం చేయాలి


భువనగిరి : ర్యాలీలో పాల్గొన్న జిట్టా అభిమానులు, వివిధ పార్టీల నాయకులు

వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు మలిదశ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా నామకరణం చేయాలని, అదే విధంగా జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నాయకుడు వంశీరాజ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బాలకృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని అన్నారు.

భువనగిరిలో కొవ్వొత్తుల ర్యాలీ

భువనగిరి : జిట్టా బాలకృష్ణారెడ్డి దశదిన కర్మ సందర్భంగా శనివారం రాత్రి భువనగిరి పట్టణంలో ఆయన అభిమానులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. స్థానిక సాయిబాబా ఆలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, అభిమానులు గోమారి సుధాకర్‌రెడ్డి, ఏవీ కిరణ్‌కుమార్‌రెడ్డి, రవికుమార్, వెంకట్, అజీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో శనివారం రాత్రి అఖిలపక్షం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వాటికి బాల్‌రెడ్డి, మునుకుంట్ల నరేశ్, గుర్రం శ్రీధర్‌రెడ్డి, వంగూరి స్వామి, నాంపల్లి రవీందర్ రెడ్డి, పక్కీరు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, జంగారెడ్డి, బుచ్చిరెడ్డి,అంజయ్య పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి


సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ రూరల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్ అన్నారు. శనివారం మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వాలు అందజేసి మాట్లాడారు. బూత్‌స్థాయిలో సభ్యత్వ నమోదుపై నాయకులు దృష్టిసారించి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, కార్యదర్శి బత్తుల జంగయ్య, జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, నాయకులు కంది లక్ష్మారెడ్డి, నూనె మాధవి, దిండు భాస్కర్, సత్తయ్య, మున్సిపల్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కట్ట కృష్ణ, శ్రీధర్, పబ్బు వంశీ, ముత్యాలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజలు, అన్నదానాలు


భువనగిరి : గంజ్ మార్కెట్‌యార్డులో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుంభం


రామన్నపేట : నిధానపల్లిలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

భువనగిరి : గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా పట్టణంలోని గంజ్ మార్కెట్‌యార్డులో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చెన్న స్వాతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర శ్రీనివాస్, తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, మనోహర్, నాగభూషణం పాల్గొన్నారు. అలాగే స్థానిక కామునికుంతలో శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లుతో పాటు కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు చేశారు.

మోటకొండూర్ : మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా మండలంలోని నాంచారిపేట గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అక్షర కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో మానెగళ్ల విక్రమ్, అద్దమడుగు నాగరాజు, నాగరాజు, ప్రవీణ్ ఉన్నారు.

రామన్నపేట : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పలు చోట్ల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా అన్నప్రసాద వితరణ చేశారు. వెల్లంకిలో మహిళలు దీపారాధన చేశారు. నిధానపల్లిలోని గణనాథుడి వద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణనాథుడికి సీఎస్ రెడ్డి ప్రత్యేక పూజలు

వలిగొండ : మండలంలోని ఆరూర్‌లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అదే గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎస్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిట్టెడి అభితేజ్‌రెడ్డి, నాగేష్, అంజయ్య, సాయిబాబా, మల్లేష, భిక్షం పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

యాదగిరిగుట్ట : పట్టణంలోని ప్రశాంత్‌నగర్, శివగల్లీ, గణేష్‌నగర్, శ్రీరాంనగర్, ఎస్సీ కాంప్లెక్స్, యాదగిరిపల్లిలోని శివాలయం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులు, నిర్వాహకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా మండపాల వద్ద భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని అందజేశారు.

బీబీనగర్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గణేష్ మండపాల వద్ద భక్తులకు అన్నప్రదాల వితరణ చేశారు.

వినాయకుడి వద్ద మహిళల కుంకుమార్చన

చౌటుప్పల్ : వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా శనివారం 8వ రోజు పట్టణంలోని ఆయా మండపాల వద్ద భక్తులు పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాణీరుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన, హోమం నిర్వహించారు.

రాజాపేట : వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని అంబేడ్కర్ కాలనీలో, శ్రీపుట్టహనుమాన్ దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. శ్రీరామకృష్ణ సాయి మందిరంలో చిత్రన్న పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా శ్రీపుట్ట హనుమాన్ దేవాలయం వద్ద సామల సురేష్ కుమార్తె రేణుశ్రీ చేసిన భరతనాట్యం ఎంతగానో అలరించింది.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి, రామారం, గుండాల గ్రామాలలోని వినాయకుడి మండపాల వద్ద శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో అట్ల రంజిత్‌రెడ్డి, ఎలిపెద్ది వెంకట్‌రెడ్డి, కన్నెబోయిన యాదగిరి, ఆవుల శ్రీను, ఆవుల వెంకన్న, సాయి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శనివారం అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ జగన్ పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.

తిమ్మాపురంలో వినాయకుడి నిమజ్జనం

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహానికి శనివారం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు రావుల నాగరాజు, ఎడ్ల కొండల్‌రెడ్డి, పిన్నెం సిద్దురాజ్, వల్లందాస్ పరమేష్, ఉప్పలయ్య, సుధాకర్, రావుల రాజశేఖర్, నర్సింహ పాల్గొన్నారు.


చౌటుప్పల్‌లో వినాయక పూజలో పాల్గొన్న మహిళలు


సంస్థాన్‌నారాయణపురం : అన్నదానం చేస్తున్న ఎస్‌ఐ, యువజన సంఘాల నాయకులు


రాజాపేటలో చిత్రాన్న పూజ నిర్వహిస్తున్న భక్తులు


యాదగిరిగుట్టలోని ప్రశాంత్‌నగర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు


వలిగొండ : వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న సీఎస్ రెడ్డి


భువనగిరి రూరల్ : వినాయక నిమజ్జనంలో పాల్గొన్న సభ్యులు


భువనగిరి : వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు


బీబీనగర్‌లో అన్నప్రసాద వితరణలో పాల్గొన్న మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, భక్తులు


రామన్నపేట : వెల్లంకిలో దీపారాధన చేస్తున్న మహిళలు

సంక్షిప్త సమాచారం

శోభాయాత్రలో నిబంధనలు పాటించాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలో నిర్వహణ కమిటీలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మోత్కూరు ఎస్‌ఐ డి.నాగరాజు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శోభాయాత్రలో డీజే సౌండ్ బాక్సులు ఉపయోగించరాదని, అలా ఉపయోగించే వాటిని సీజ్ చేస్తామన్నారు. అశ్లీల నృత్యాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే పదాలను ప్రదర్శించవద్దన్నారు. బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధమన్నారు.

డీజేలకు అనుమతులు లేవు

రామన్నపేట : గణేష్ నిమజ్జన ఉత్సవాలలో డీజేలను ఉపయోగించడానికి అనుమతులు లేవని ఎస్‌ఐ పి.మల్లయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సత్తయ్య మృతికి సంతాపం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని బాహుపేట గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షుడు మచ్చ సత్తయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కర్రె వెంకటయ్య, రాంరెడ్డి, మహేందర్, వెంకటయ్య ఉన్నారు.

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదినం

అడ్డగూడూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వల్లంభట్ల రవీందర్‌రావు, గూడేపు పాండు, మాజీ ఎంపీటీసీ పెండేల భారతమ్మ, నాగరాజు, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం

మోత్కూరు : మండలానికి నూతనంగా వచ్చిన ఎస్‌ఐ దొమ్మెటి నాగరాజును బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బత్తుల యాదగిరి, బుంగ నవీన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన జెల్ల ప్రకాష్ ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి శనివారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కూనూరు సాయికుమార్ రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.